بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 26.01.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధ పరిస్థితులు, సంఘటనల ప్రస్తావన
# మూడవ ప్రపంచ యుద్ధం తప్పి పోవుటకు దుఆ చేయాలని దుఆ కొరకు పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 26.01.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَ اِیَّاکَ نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَ لَا الضَّآلِّیۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తగిలిన గాయాల వివరాలలో మరి కొన్ని కథనాలు గలవు. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం ఆ సందర్భంన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరిని దైవ మార్గంలో హత్య చేస్తాడో అతనిపై అల్లాహ్ ఆగ్రహం కఠినమగును. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఖంను రక్తం కారేటట్లు ఏ జాతి చేయునో ఆ జాతిపై అల్లాహ్ తఆలా ప్రకోపం అధికగును.

తిబ్రానిలో ఇట్లు కథనం గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడినప్పుడు ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ముఖంను గాయపర్చిన జాతిపై అల్లాహ్ తఆలా ఆగ్రహం చాలా కఠినమగును. అనంతరం కొంచెం సమయం ఆగి ఇట్లనిరి. ఓ అల్లాహ్ై నా జాతిని క్షమించుము, ఎందుకనగా దానికి తెలియదు. కావున వారు స.అ.స. కరుణ అల్లాహ్ తఆలా గుణంను పూర్తిగా కలిగి ఉన్నందున వారు గాయ పడి రక్తం కారుతున్నను కరుణ విజయం సాధించెను. కనుక అప్పుడు వారు స.అ.స. మరల ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! వీరు అజ్ఞానం, అవివేకం వలన ఈ దౌర్జన్యాలు చేస్తున్నారు. వీరిని క్షమించుము. వీరి తప్పుల వలన వీరిని శిక్షించకుము. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى آلِ مُحَمَّدٍ۔ ఎంత కరుణ, దయను ప్రదర్శించారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఇప్పటికి నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూస్తున్నాను. ప్రవక్తలలో ఒక ప్రవక్త స్థితిని వారు వినిపిస్తున్నారు. అతనిని వారి జాతి కొట్టి కొట్టి రక్తం కారుతున్నట్లు చేసెను. వారు తమ ముఖం నుండి రక్తంను తూడ్చుకొంటూ ఇట్లనుతుండిరి. ఓ అల్లాహ్! నా జాతిని క్షమించుము. ఎందుకనగా వారికి తెలియదు.

దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) కూడ సీరత్ ఖాతమున్నబియ్యాన్ స.అ.స.లో వివరంగా ఇట్లు వ్రాశారు. పర్వత సందులోకి చేరుకున్న తర్వాత హజ్రత్ అలీ (రజి) సహాయంతో తమ గాయాలను వారు స.అ.స. కడుక్కొనిరి. వారి స.అ.స. చెంపలో కుచ్చుకొని ఉన్న రెండు శిలలను అబూఉబైదహ్ బిన్ అల్ జర్రాహ్ (రజి) ఎంతో కష్టంతో తమ దంతాలతో గుంజి

బయటకు తీసిరి. ఈ ప్రయత్నంలో వారి రెండు దంతాలు కూడ విరిగిపోయినవి. అప్పుడు వారి స.అ.స. గాయాల నుండి చాలా రక్తం ప్రవహిస్తుండెను. ఈ రక్తంను చూస్తు ఎంతో విచారంతో వారు ఇట్లునుతుండిరి. كَيْفَ يَفْلَحُ قَوْمٌ خَضَبُوْا وَجْهَ نَبِيِّهِمْ بِالدَّمِ وَهُوَ يَدْعُوْهُمْ اِلٰى رَبِّهِمْ۔ అనగా ఒక జాతిని ప్రవక్త అల్లాహ్ వైపు పిలుస్తున్నాడనే కారణంతో తమ ప్రవక్త ముఖంను గాయపర్చిన జాతి ఎలా మోక్షం పొందును. అనంతరం వారు కొంచెం సమయం మౌనం పాటించిన తర్వాత ఇట్లనిరి. اَللّٰهُمَّ اغْفِرْ لِقَوْمِىْ فَاِنَّهُمْ لَا يَعْلَمُوْنَ۔ అనగా ఓ నా అల్లాహ్! నువ్వు నా జాతిని క్షమించుము. ఎందుకనగా వీరితో ఈ తప్పు మూర్ఖత్వం, అజ్ఞానం వలన జరిగింది. ఇదే సందర్భంన ఈ ఖుర్ఆన్ సూక్తి అవతరించెనని కథనంలో గలదు. అనగా శిక్షించు, క్షమించు అధికారం అల్లాహ్ తఆలాకే గలదు. దీనితో మీకు సంబంధం లేదు. ఇష్టమున్న వారిని అల్లాహ్ తఆలా క్షమించును తోచిన వారిని అల్లాహ్ తఆలా శిక్షించును.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి భయంకరమైన వార్తలు విన్న ఫాతిమతుజ్జుహ్రా (రజి) మదీనా నుండి బయలు దేరిన కొంత సమయం తర్వాత అక్కడికి చేరుకొనిరి. చేరుకోగానే వారి స.అ.స. గాయాలను కడగడం మొదలు పెట్టిరి. కాని ఎంత ప్రయత్నించినా రక్తం ఆగలేదు. చివరికి హ్రజత్ ఫాతిమతుజ్జుహ్రా (రజి) ఒక బస్త ముక్కను కాల్చి దాని బూడిదను వారి స.అ.స. గాయంపై కట్టిరి. తద్వారా రక్తం ఆగిపోయినది. ఇతర మహిళలు కూడ ఈ సందర్భంన క్షతగాత్రులైన అనుచరులకు సేవలందించిరి.

హ్రజత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఈ సందర్భంను ఇట్లు ప్రస్తావించారు. ఉహద్ యుద్ధం సందర్భంన ఒక రాయి వారి స.అ.స. తల కవచంకు తగిలినది. దాని శిలలు వారి తలలో దిగినవి. తద్వారా వారు స.అ.స. స్పృహ కోల్పోయి వారి స.అ.స. చుట్టు యుద్ధం చేస్తూ అమరులై పడి ఉన్న శవాలపై పడిపోయిరి. అనంతరం మరికొందరి అనుచరుల శవాలు వారి స.అ.స. పవిత్ర శరీరంపై పడ్డాయి. వారు స.అ.స. హతమైనారని ప్రజలు భావించిరి. కాని వారిని బొంద నుండి బయటికి తీసినప్పుడు వారు స్పృహలోకి వచ్చిరి. అప్పుడు శత్రువు నన్ను గాయపర్చినాడని, నా దంతాలను విరగ్గొట్టారు, నా బంధు మిత్రులను హత్య చేశారని వారు స.అ.స. భావించలేదు. వారు స.అ.స. స్పృహలోకి రాగానే ఇట్లు దుఆ చేసిరి. ربِ اغفِر لِقومِی فاِنهم لا یعلمون అనగా ఓ నా పోషకుడా! వీరు నా స్థాయిని తెలుసుకోలేదు. అందుకే నువ్వు వీరిని క్షహించుము, వీరి పాపాలను క్షమించుము.

ఉహద్ యుద్ధంలో దేవదూతలు హాజరై యుద్ధం చేసిన విషయం కూడ ప్రస్తావించబడుతుంది.

హ్రజత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. నేను ఉహద్ యుద్ధం రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ఇద్దరు వ్యక్తులను చూశాను. వారు తెల్ల వస్త్రములను ధరించి ఉండిరి. తీవ్రంగా వారు యుద్ధం చేస్తుండిరి. నేను వారిద్దరని అంతకు ముందు గాని దాని తర్వాత గాని ఎన్నడు చూడలేదు. అనగా జిబ్రాయీల్ (అ), మీకాయీల్ (అ).

ఉర్వ ఆధారంగా అల్లామా బైహఖీ ఇట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా వారితో సహనం, నిష్టాపరతకు బదులుగా ఐదు వేల దూతల ద్వారా సహాయం చేస్తానని వాగ్దానం చేసెను. అల్లాహ్ తఆలా అలాగే

చేసెను. కాని వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంను పాటించకుండా వరుసలను వీడిరి. విల్లుకారులు కూడ తమ స్థలంను విడిచి ప్రాపంచికంను కోరినందున దేవదూతలు కూడ సహాయంను విడిచిరి. అప్పుడు అల్లాహ్ తఆలా ఈ సూక్తిని అవతరింపజేసెను. మీరు అల్లాహ్ తఆలా ఆదేశంతో అవిశ్వాసులను ఓడిస్తున్నప్పుడు నిశ్చయంగా అతడు తన వాగ్దానంను పూర్తి చేసెను. ముహమ్మద్ బిన్ సాబిత్ ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున ఇట్లనిరి. ఓ ముస్అబ్ (రజి)! నువ్వు ముందడుగు వేయుము. అప్పుడు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త స.అ.స.! ముస్అబ్ అమరులైనారు కదా! బదులుగా వారు స.అ.స. ఇట్లనిరి. అవును. కాని ఒక దేవదూతను అతనికి బదులుగా నిలబెట్టి అతనికి ఆ పేరు పెట్టబడెను. సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) ఆధారంగా అల్లామా ఇబ్నె అసాకిర్ ఇట్లు ఉల్లేఖించారు. ఉహద్ రోజున నేను స్వయంగా ఇట్లు చూశాను. నేను బాణాలు విసరగా ఆ బాణాలను తెల్లటి దుస్తులు ధరించిన ఒక అందమైన వ్యక్తి తీసుకొని నాకిచ్చేవాడు. నాకు అతడు తెలియదు. తుదకు అతడు దేవదూత అని నేను భావించాను.

తమ ఖుత్బాలో కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ ఈ సంఘటనను కూడ ప్రస్తావించారు. అనుచరులు (రజి) ఇట్లు ఉల్లేఖించారు. బదర్ యుద్ధంలో దేవదూతలు చూడబదిరి. వారి తలలపై నల్లటి తల పాగాలుండెను. వారి యునిఫామ్ ఒకే విధంగా ఉండెను. కథనాలన్నిటిని జమ చేయగా వారు ఆశ్చర్యానికి గురైరి. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం مُسَوِّمِيۡنَ (శిక్షించువారు) విశ్లేషణ చేసినట్లుగానే జరిగెను. ఇదే విధంగా ఉహద్ యుద్ధంలో ప్రదర్శించబడిన దేవదూతల తలలపై ఎర్రటి తలపాగాలు సంకేతంగా ఉండెను. ఎర్రటి రంగులో కొంత భాధాతప్త సందేశము కూడ ఉండెను. ఎందుకనగా ఉహద్ యుద్ధంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గాయాల వలన అనుచరులకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మొత్తం జీవితంలో అంత బాధ ఎన్నడు కలుగలేదు. ఒక బాధ తర్వాత మరో బాధతో కూడిన వార్త వారికందెను. దుఃఖాలతో వారు అచేతనంగా మారిరి. సారాంశమేమనగా ఈ యుద్ధంలో దేవదూతల గుర్తుగా ఎన్నుకోబడిన రంగులో బాధ, రక్తం, దుఃఖంతో కూడిన కోణం దాగి ఉండెను.

అనుచరుల స్థిరత్వం, వీరత్వ సంఘటనలు కూడ చాలా ఉన్నాయి. అనగా వారెలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రక్షణ కొరకు తమ ప్రాణాలను అర్పించారో తెలుపు సంఘటనలు. దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాసిరి. అప్పుడు భీకర యుద్ధం జరుగుతుండెను. ముస్లింలకు ఒక భయంకరమైన ఆపద, పరీక్ష సమయమది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారనే వార్త విని చాలా మంది అనుచరులు ధైర్యం కోల్పోయిరి. ఆయుధాలను క్రిందపడేసి రణరంగం నుండి పక్కకు తప్పుకొనిరి. వారిలోనే హజ్రత్ ఉమర్ (రజి) కూడ ఉండిరి. ఈ విధంగా వీరు రణరంగం నుండి పక్కకు వచ్చి కూర్చొని ఉండగా అక్కడికి ఒక అనుచరుడు అనస్ బిన్ నజర్ అన్సారి (రజి) చేరుకొని, వీరిని చూసి ఇట్లడిగిరి. మీరిక్కడ ఏమి చేస్తున్నారు? వారిట్లు సమాధానమిచ్చిరి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారు. ఇక యుద్ధం చేయడంతో ప్రయోజనమేమిటి? అనస్ (రజి) ఇట్లనిరి. ఇదే యుద్ధం చేయు అసలు సమయం. తద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పొందిన మరణం మనకు కూడ లభించును. అయినా వారి స.అ.స. తర్వాత జీవించే లాభమేమిటి? అప్పుడు వారికెదురుగా సాద్ బిన్ మఆజ్ (రజి) రాగా వారిట్లనిరి. ఓ సాద్! ఈ పర్వతం నుండి నాకు స్వర్గ సువాసన వస్తుంది. ఇలా చెప్పిన తర్వాత అనస్ (రజి) శత్రువుల వరుసలలో ప్రవేశించి యుద్ధం చేస్తూ చేస్తూ అమరులైరి. యుద్ధం తర్వాత చూడగా వారి శరీరంపై 80 గాయాలుండెను. ఇది ఎవరి శవమో ఎవరు గుర్తు పట్టలేకుండెను. చివరికి వారి సోదరి వారి వ్రేలు చూసి వారిని గుర్తు పట్టెను.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కూడ వీరి అమరత్వంను ప్రస్తావించిరి. వారు (రజి) ఇట్లనిరి. ఉహద్ యుద్ధంలో ముస్లింలకు మరల విజయం ప్రసాదించినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మాలిక్ బిన్ అనస్ (రజి)ను అన్వేషించండి. అప్పుడు వారి సోదరి ఒక చోట ఒక శవం ముక్కలలోని ఒక వ్రేలు ద్వారా గుర్తు పట్టి పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వార్తనందించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుచరులకు ఈ విధంగా అభిమానముండెను. ఈ ప్రస్తావన తర్వాత కూడ కొనసాగును. ఇన్‌షాఅల్లాహ్.

అనంతరం హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం యెమెన్ అహ్మదీయుల కొరకు కూడ దుఆలు చేయండి. వారు ఈ రోజులలో చాలా కష్టాలలో చిక్కుకొని ఉన్నారు. ఇదే విధంగా ముస్లిం సమాజం కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారిలో కూడ ఏకత్వం, ఐక్యతను కల్పించి, వివేకం, సద్బుద్ధి ప్రసాదించుగాక! ప్రపంచ సాధారణ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. చాలా వేగంగా యుద్ధం వైపు పరుగిడుతున్నారు. అల్లాహ్ తఆలా కరుణించుగాక!

హుజూరె అన్వర్ చివరలో ఇద్దరు మృతులు అనగా హాఫిజ్ డాక్టర్ అబ్దుల్ హమీద్ గామాంగా నాయిబ్ అమీర్ సీరాలియోన్ గారి, తాహిర నజీర్ బేగం భర్త చౌధ్రీ రషీదుద్దీన్ మురబ్బి సిల్సిల గారి సద్గుణాలను ప్రస్తావించి, పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి, ఇట్లు దుఆ చేసిరి. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించుగాక! వారి సత్కార్యాలను కొనసాగించుటకు వారి పిల్లలను అనుగ్రహించుగాక!

اَلْحَمْدُلِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*